ఉత్తర కోస్తాలో పొడి వాతావరణం

- భారత వాతావరణ కేంద్రం

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

నైరుతి బంగాళాఖాతం, పరిసరాల్లో ఉన్న ఉపరితల ఆవర్తనం బుధవారానికి నైరుతి, ఆనుకుని ఉన్న ఆగ్నేయ బంగాళాఖాతం ప్రాంతాల్లో సగటు సముద్ర మట్టానికి 1.5 కిలోమీటర్ల ఎత్తులో విస్తరించి ఉందని అమరావతిలోని భారత వాతావరణ కేంద్రం తెలిపింది. ఆంధ్రప్రదేశ్, యానాంలో దిగువ ట్రోపో ఆవరణలో ఉత్తర, ఈశాన్య దిశగా గాలులు వీస్తున్నట్లు తెలిపింది. వీటి ఫలితంగా రాష్ట్రంలోని ఉత్తర కోస్తాంధ్ర, యానాంలలో గురువారం పొడి వాతావరణం ఏర్పడే అవకాశముందన్నారు. దక్షిణ కోస్తాంధ్రలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు ఒకట్రెండు చోట్ల నమోదయ్యే అవకాశం ఉందని వెల్లడించింది.

వైద్య కళాశాలలను ప్రయివేటీకరించొద్దు

- వైసిపి ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు
- తాడిపత్రిలో పెద్దారెడ్డిని అడ్డుకున్న పోలీసులు

ప్రజాశక్తి - యంత్రాంగం

ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రయివేటీకరణను నిరసిస్తూ వైసిపి ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు, ర్యాలీలు నిర్వహించారు. తహశీల్దార్లకు, కలెక్టర్లకు వినతిపత్రాలు అందజేశారు. మెడికల్ కాలేజీలను ప్రయివేటుపరం చేస్తే పేదవాడికి వైద్యం ఎలా అందుతుందని తాజా, మాజీ ప్రజాప్రతినిధులు ప్రశ్నించారు.

విజయనగరం, పార్వతీపురం మన్యం జిల్లాల్లోని అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో ర్యాలీలు, నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. చీపురుపల్లి నియోజకవర్గ కేంద్రంలో జరిగిన ర్యాలీలో శాసనమండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ పాల్గొన్నారు. గరివిడి నుంచి చీపురుపల్లి తహశీల్దార్ కార్యాలయం వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. బొబ్బిలిలో ర్యాలీకి అనుమతి లేదని పోలీసులు అడ్డుకున్నారు. 30 మందికి మాత్రమే అనుమతి ఇవ్వడంతో ర్యాలీగా తహశీల్దార్ కార్యాలయానికి వెళ్లి వినతిపత్రం అందజేశారు. అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాల్లోని అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో నిరసన ర్యాలీలు నిర్వహించారు. తాడిపత్రి నియోజకవర్గంలో యాడికిలో నిర్వహించే ర్యాలీకి వెళుతున్న మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డిని పోలీసులు అడ్డుకున్నారు. అనుమతులు ఇచ్చి తనను అడ్డుకోవటంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పశ్చిమగోదావరి జిల్లా పోడూరు మండలం తూర్పుపాలెం నుంచి ఆచంట తహశీల్దార్ కార్యాలయం వరకూ నిర్వహించారు. అనంతరం తహశీల్దార్‌కు వినతిపత్రం సమర్పించడానికి వస్తే కార్యాలయంలో అధికారులెవ్వరూ లేకపోవడంతో వినతి పత్రాన్ని కార్యాలయం గోడకు అంటించారు. తాడేపల్లిగూడెంలో మాజీ ఉపముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ ఆధ్వర్యాన ర్యాలీ నిర్వహించారు.

నంద్యాల జిల్లా కల్లూరు మండలంలో కాటసాని రాంభూపాల్‌రెడ్డి ఇంటి నుంచి తహశీల్దార్ కార్యాలయం వరకు ప్రదర్శన నిర్వహిస్తున్న వైసిపి కార్యకర్తలు

తిరుపతిలో భూమన కరుణాకర్‌రెడ్డి, చంద్రగిరిలో చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి, గూడూరులో మేరిగ మురళి, సత్యవేడులో నూకతోటి రాజేష్, పుత్తూరులో ఆర్‌కె రోజా ఆధ్వర్యంలో భారీ ర్యాలీలు జరిగాయి. ప్రకాశం జిల్లా దర్శిలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి గడియార స్తంభం సెంటర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. నెల్లూరు జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు చేపట్టారు. తహశీల్దార్, ఆర్‌డిఒ, కలెక్టర్ కార్యాలయాల అధికారులకు వినతిపత్రాలు అందజేశారు.

కర్నూలులో ఎస్‌టిబిసి గ్రౌండ్ నుంచి జిల్లా పరిషత్ వరకూ ర్యాలీ నిర్వహించారు. నంద్యాలలో ఉదయానంద రెసిడెన్సి నుండి కలెక్టర్ కార్యాలయం వరకూ ర్యాలీ నిర్వహించి జెసికి వినతిపత్రం అందజేశారు. మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్ బాషా పాల్గొన్నారు. నూజివీడులో మాజీ ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప్ అప్పారావు నూజివీడు సబ్ కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం అందించారు. విశాఖ ఉత్తర నియోజకవర్గం పరిధిలో గురుద్వార్ జంక్షన్ నుంచి సీతమ్మధార తహశీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి, తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. విశాఖ తూర్పు నియోజకవర్గం పరిధిలో విమ్స్ మెయిన్‌గేటు నుంచి చినగదిలి తహశీల్దార్ కార్యాలయం వరకు, విశాఖ దక్షిణ నియోజకవర్గంలో ఎవిఎన్ కళాశాల డౌన్ నుంచి టర్నర్ చౌల్ట్రీ వరకు ర్యాలీ నిర్వహించారు. చోడవరంలో మాజీ మంత్రి, వైసిపి అనకాపల్లి జిల్లా అధ్యక్షులు గుడివాడ అమర్‌నాథ్ పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వానికి ప్రచార పిచ్చి : బొత్స

టిడిపి కూటమి ప్రభుత్వానికి పబ్లిసిటీ ప్రచారం పిచ్చి తప్ప అభివృద్ధి పట్టడంలేదని రాష్ట్ర శాసనమండలి ప్రతిపక్ష నేత, వైసిపి నాయకులు బొత్స సత్యనారాయణ విమర్శించారు.

విజయనగరంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో మూడు లక్షల ఇళ్లు నిర్మించామని చెప్పిన చంద్రబాబు ఎప్పుడు భూ సేకరణ చేశారో, ఎప్పుడు ఇళ్లు నిర్మించారో లెక్కలు చెప్పాలని ప్రశ్నించారు. ఎవరో కార్యక్రమం చేస్తే దానిని తాను చేసినట్లుగా చంద్రబాబు గొప్పలు చెప్పుకోవడం అలవాటుగా మారిందని ఎద్దేవా చేశారు. దోపిడీదారులకు, తాబేదారులకు లబ్ధి చేకూర్చడానికే ప్రభుత్వ వైద్య కళాశాలలను ప్రైవేటుపరం చేస్తున్నారని విమర్శించారు.

పాఠశాలల్లో బాలల దినోత్సవం జరపాలి

- జనవిజ్ఞాన వేదిక

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

బాలల దినోత్సవ కార్యక్రమాన్ని ఈ నెల 14న పాఠశాలల్లో నిర్వహించాలని జనవిజ్ఞాన వేదిక కోరింది. ఈ మేరకు వేదిక అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కెఎస్ లక్ష్మణరావు, తవ్వా సురేష్ బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. దేశ మొదటి ప్రధాన మంత్రి, భారతదేశ నిర్మాణ శిల్పి, చిన్నారులకు అత్యంత ప్రియతమ నాయకుడు పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా ఆరు దశాబ్దాలుగా ప్రతియేటా నవంబరు 14న బాలల దినోత్సవాన్ని నిర్వహించుకుంటున్నట్లు తెలిపారు. చిన్నారుల్లో సృజనాత్మకత, నాయకత్వ లక్షణాలు, సామాజిక చైతన్యం పెంపొందించేందుకు ప్రతియేటా వివిధ కార్యక్రమాలు నిర్వహించడం ఆనవాయితీగా జరుగుతోందని పేర్కొన్నారు. సమ్మెటివ్ అసెస్‌మెంట్-1 పరీక్షల పేరుతో ఈసారి నిర్వహించకపోవడం విచారకరమని తెలిపారు. బాలల దినోత్సవం ప్రాధాన్యతను పరిగణనలోకి తీసుకొని యథావిధిగా ఈ ఏడాది నిర్వహించాలని కోరారు.

చిన్న, మధ్య తరగతి ఆలయాల్లో సిజిఎఫ్ నిధుల వినియోగం

- సమీక్షలో మంత్రి ఆనం రామనారాయణరెడ్డి

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్ర వ్యాప్తంగా చిన్న, మధ్య తరగతి ఆలయాల అభివృద్ధికి అధికారులు సిజిఎఫ్ నిధులు వినియోగించాలని దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆదేశించారు. సిజిఎఫ్, డిడిఎన్ఎస్ నిధులపై బుధవారం సచివాలయంలో ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. సిజిఎఫ్ నిధుల ద్వారా ఆలయాల మౌలిక సదుపాయాల అభివృద్ధి, గర్భగుడి, ప్రాకారాలు, రహదారులు, నీటి సదుపాయాలు, విద్యుత్ వ్యవస్థలు, యాత్రికుల సౌకర్యాల ఏర్పాట్లు, పర్యావరణ హిత కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. దేవాదాయశాఖ అధికారులు ఆలయ పునర్నిర్మాణ పనులను సమయానికి పూర్తి చేయాలని, అభివృద్ధి పనులు ఎప్పటికప్పుడు పారదర్శకంగా నిర్వహించాలని ఆదేశించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఆలయాల అభివృద్ధి ప్రాజెక్టుల కోసం నియోజకవర్గాల వారీ వచ్చిన లిస్టుల ఆధారంగా నిధుల కేటాయింపు ఉంటుందని, ఆలయాల అవసరాలు, యాత్రికుల సౌకర్యాలు, స్థానిక పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని ప్రాధాన్యత క్రమంలో నిధులు విడుదల చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు. ధూపదీప నైవేద్య నిధి (డిడిఎన్ఎస్)పైనా సమీక్షించారు. ఈ సమావేశంలో కొత్తగా ప్రతిపాదిత ఆలయాల జాబితా, పనుల పురోగతి, నిధులు వినియోగంపై విస్తృతంగా చర్చించారు. ఈ సమీక్షలో దేవాదాయశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ హరి జవహర్‌లాల్, కమిషనరు రామచంద్రమోహన్, ఇంజినీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

రాజధానిలో 3 ప్రాజెక్టులకు ఆమోదం

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాజధాని అమరావతి నగరంలో మూడు ప్యాకేజీల్లో వివిధ పనులకు సంబంధించి బుధవారం ఆమోదం లభించింది. అథారిటీ తీర్మానం మేరకు జిఒ నెంబరు 1235 జారీ చేసినట్లు పట్టణాభివృద్ధిశాఖ ముఖ్య కార్యదర్శి సురేష్‌కుమార్ తెలిపారు. దీనిలో ప్యాకేజీ నెంబరు 46లో ప్రపంచబ్యాంకు, ఎడిబి నిధులతో జోన్ 1, 2, 3, 5, 6లో ప్యాకేజీ 47లో జోన్ 4, 7, 8, 10లోనూ ప్యాకేజీ 48లో జోన్ 12, 12ఎలో సీవరేజ్ ట్రీట్‌మెంటు ప్లాంట్లు నిర్మించనున్నారు. ఈ పనులన్నీ మెగా ఇంజినీరింగ్ కంపెనీకి అప్పగించారు.

దీనికోసం 46వ ప్యాకేజీలో 274.76 కోట్లు, 47లో రూ.304 కోట్లు, 48లో రూ.217 కోట్లు వెచ్చించనున్నారు. దీనికోసం 4.65 ఎక్సెస్ ఓవర్ ఇసివి విలువ ప్రకారం టెండర్లు కేటాయించనున్నారు. వీటితోపాటు ప్యాకేజీ 51 కింద క్రిష్టాయపాలెం, వెంకటపాలెం, ఉండవల్లి, పెనుమాక పరిధిలోని జోన్ 8లో అభివృద్ధి పనులకూ ఆమోదం తెలుపుతూ టెండర్లు పిలిచేందుకు ఆమోదిస్తూ జిఒ నెంబరు 1234 జారీ చేశారు.

క్వాంటం కంప్యూటర్ సెంటర్‌కు రూ.99 కోట్లు

రాజధాని పరిధిలో అమరావతి క్వాంటం కంప్యూటింగ్ సెంటర్ ఏర్పాటుకు అవసరమైన కార్యాచరణకు వీలుగా రూ.99.62 కోట్లు నిధులు కేటాయించారు. ఈ మేరకు జిఒ నెంబరు 1233 విడుదల చేశారు. త్వరలో ఆసక్తి వ్యక్తీకరణ టెండర్లు పిలవనున్నారు. దీనికి సంబంధించిన కమిషనర్‌కు హక్కులు కల్పించారు.

రెండో పంపింగ్ స్టేషన్

రాజధాని అమరావతి పరిధిలో వరల్డ్ బ్యాంకు, ఎడిబి సాయంతో వరద పంపింగ్ స్టేషన్ నిర్మాణానికి వీలుగా అనుమతులిస్తూ జిఒ నెంబరు 1231 విడుదల చేశారు. రూ.595 కోట్లతో నిర్మించనున్న ఈ పంపింగ్ స్టేషన్‌ను ఉండవల్లి పరిధిలో నిర్మించనున్నారు. గతంలో ఉన్న పంపింగ్ స్టేషన్‌కు అదనంగా 8,400 క్యూసెక్కుల సామర్థ్యంతో ఇది నిర్మితమవుతుంది.

రూ.7,500 కోట్లకు అనుమతి

రాజధాని నిర్మాణం కోసం నేషనల్ బ్యాంక్ ఫర్ ఫైనాన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అండ్ డెవలప్‌మెంట్ బ్యాంకు నుండి రూ.7,500 కోట్లు తీసుకోవాలని గతంలో అథారిటీ చేసిన తీర్మానాన్ని ఆమోదిస్తూ జిఒ నెంబరు 228 జారీ చేశారు. ఇప్పటికే వీటికి సంబంధించిన చెక్కును అధికారులు సిఆర్‌డిఎ కమిషనర్‌కు అందజేసిన సంగతి తెలిసిందే.

పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ నుండి రూ.1,500 కోట్లు

అమరావతి కోసం పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ నుండి రూ.1,500 కోట్లు రుణం తీసుకోనున్నారు. ఇటీవల కేబినెట్లో దీనికి ఆమోదం లభించిన సంగతి తెలిసిందే. దీనికి ప్రభుత్వం గ్యారంటీ ఇవ్వనుంది. ఈ మేరకు జిఒ నెంబరు 227 జారీ చేశారు.

అక్రిడిటేషన్లకు దరఖాస్తుల ఆహ్వానం

- ఐఅండ్‌పిఆర్ డైరెక్టర్ విశ్వనాథన్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్ర, జిల్లా స్థాయిల్లో వివిధ పత్రికల్లో పనిచేస్తున్న పాత్రికేయులకు వచ్చే ఏడాది నుంచి రెండేళ్ల కాలపరిమితికి సమాచార, పౌరసంబంధాల శాఖ జారీ చేసే నూతన అక్రిడిటేషన్‌లకు దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు ఆ శాఖ డైరెక్టర్ కెఎస్ విశ్వనాథన్ తెలిపారు. అక్రిడిటేషన్ల జారీకి అర్హత కలిగిన పాత్రికేయుల నుంచి దరఖాస్తులను ఆన్‌లైన్‌లో స్వీకరించనున్నట్లు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తుల నమోదుకు ముందుగా మీడియా సంస్థల వివరాలను పోర్టల్‌లో పొందుపరచాల్సి ఉన్నందున సంబంధిత ధ్రువీకరణ పత్రాలను పెన్‌డ్రైవ్‌లలో పొందుపరిచి, వాటి నకలును విజయవాడలోని సమాచార, పౌరసంబంధాల శాఖ కార్యాలయంలో అందజేయాలన్నారు. అనంతరం పాత్రికేయులకు ఈ నెల 14వ తేదీ నుంచి https://mediarelations.ap.gov.in వెబ్‌సైట్‌లో సూచించిన విధంగా సంబంధిత వివరాలను నమోదు చేయాల్సి ఉంటుందని వెల్లడించారు.

సైకిల్ ర్యాలీలో పాల్గొన్న హోంమంత్రి అనిత

డ్రగ్స్, గంజాయి అరికట్టేందుకు చర్యలు

- హోంమంత్రి అనిత

ప్రజాశక్తి- పాయకరావుపేట/ ఎస్.రాయవరం (అనకాపల్లి జిల్లా)

రాష్ట్రంలో డ్రగ్స్, గంజాయిని పూర్తిగా అరికట్టేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు హోంమంత్రి వంగలపూడి అనిత తెలిపారు. రాష్ట్రంలో డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించేందుకు, మాదక ద్రవ్యాలను, గంజాయిని పూర్తిగా అరికట్టేందుకు యువత, ప్రజలకు అవగాహన కల్పిస్తూ బుధవారం పాయకరావుపేటలో అనకాపల్లి జిల్లా పోలీసు యంత్రాంగం ఆధ్వర్యాన అభ్యుదయం సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని పోలీసు ఉన్నతాధికారులతో కలిసి అనిత ప్రారంభించారు. పాయకరావుపేట నుంచి శ్రీకాకుళం జిల్లా ఇచ్చాపురం వరకూ సుమారు నెల రోజుల పాటు ఈ ర్యాలీ కొనసాగుతుందని హోం మంత్రి తెలిపారు. డ్రగ్స్‌కు యువత దూరంగా ఉండాలని కోరారు. గంజాయి రవాణా, సరఫరా జరుగుతున్నట్లు తెలిస్తే 112, 1972 నంబర్లకు సమాచారం ఇవ్వాలని కోరారు.

డ్రగ్స్ వినియోగానికి దూరంగా ఉంటామంటూ సమాజం నుంచి మాదక ద్రవ్యాలను పారదోలుతామంటూ స్థానిక యువతతో ప్రమాణం చేయించారు. ఈ సంధర్భంగా ఏర్పాటుచేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. పాయకరావుపేట సిఐ జి అప్పన్న ఆధ్వర్యాన జరిగిన ఈ ర్యాలీలో విశాఖపట్నం రేంజ్ డిఐజి గోపీనాథ్ జెట్టి, అనకాపల్లి జిల్లా ఎస్పి తుహిన్ సిన్హా, జిల్లా అడిషనల్ ఎస్పి (క్రైమ్) ఎల్.మోహనరావు, అనకాపల్లి డిఎస్పి శ్రావణి, నర్సీపట్నం డిఎస్పి శ్రీనివాసరావు, పాయకరావుపేట ఎక్సైజ్ సిఐ జి.శ్రీనివాసు తదితరులు పాల్గొన్నారు. పాయకరావుపేటలో ప్రారంభించిన అభ్యుదయం సైకిల్ యాత్ర బుధవారం సాయంత్రానికి అడ్డరోడ్డు జంక్షన్‌కు చేరుకుంది. నర్సీపట్నం డిఎస్పి పి.శ్రీనివాసరావు, స్థానిక సిఐ లడ్డు రామకృష్ణ నేతృత్యంలో పోలీసులు ర్యాలీకి స్వాగతం పలికారు.

మహారాజశ్రీ గౌరవనీయులైన IVవ అదనపు జిల్లా జడ్జి కోర్టు,
KURNOOL
E.P. No. 391 of 2022 in A.A. No. 57/2019
Between:-
M/S Shriram Transport Finance Co. limited.,
Rep. by its GPA Holder Sri. Harikrishna Achary.
...Decree Holder
Versus
The JDr1
M. FIROZ BASHA S/o M. Akbar basha
H.NO 51-150-18-e-5, Baba Brundavana Nagar, kurnool.
JDR2
M.Nagaraju S/o.M.Ramudu
H.No. 51-14-55-A-2, Chalavari street, Kurnool.
...Judgment Debtors
1,2 వ ప్రతివాదులకు ఆర్డర్ 22 రూల్ 37 సి.పి.సి. నోటీసు :
పై నంబర్ అమలు అర్జీ (E.P.) లో వాది Dhr. అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారు 1,2 వ ప్రతివాదులైన (JDr.1&2)మీ పైనా ఆర్బిటేషన్ అవార్డును పొంది అవార్డు అమలు చేయమని కోరుతూ అమలు అర్జీ (E.P.) దాఖలు చేసి ఉన్నారు. పై అమలు అర్జీ నందు కోర్టువారు మీకు మీరున్న అడ్రసుకు order 22, Rule. 37, నోటీసులు ఎన్నిసార్లు పంపించిన ఉద్దేశపూర్వకంగా తీసుకోకుండా తిప్పి వెనుకకు పంపుతూ ఉన్నారు. కావునా పై అమలు అర్జీ నందు మీకు ఏమైనా ఆక్షేపనలు వున్న ఎడల పై కోర్ట్ వారి యెదుట 13-11-2025వ తేదీన ఉదయం 10:30 గంటలకు కర్నూలు కోర్టు నందు హాజరై మీ ఆక్షేపనలు తెలుపుకోవలెను. లేని యెడల పై అమలు అర్జీ మీ పరోక్షమందు తీర్మానించబడునని తెలియజేయడమైనది.
(కోర్టు ఉత్తర్వుల మేరకు)
PD: 13.11.2025
Sri. N.SANJEEVA RAYUDU,
Sri. V.THIRUPALU,
Dhr తరపు న్యాయవాదులు, Kurnool,

మహారాజశ్రీ గౌరవనీయులైన IVవ అదనపు జిల్లా జడ్జి కోర్టు,
KURNOOL
E.P. No. 52 of 2025 in A.A. No. 918/2023
Between:-
M/S Shriram Transport Finance Co. limited..
Rep. by its GPA Holder Sri. Harikrishna Achary.
...Decree Holder
Versus
JDR1.
D.Venkateswarlu S/o. D.Rajanna
H.No. 76-111-46-9-18, Nirmal Nagar,
Kurnool city. ...Kurnool dist
JDR 2.
D.Narayana S/o. D.Pakkirappa
H.No. 49/1A-120-C,J.N.R Nagar,
Kurnool town & dist 518001.
...Judgment Debtors
1,2 వ ప్రతివాదులకు ఆర్డర్ 21 రూల్ 37 సి.పి.సి. నోటీసు :
పై నంబర్ అమలు అర్జీ (E.P.) లో వాది Dhr. అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారు 1,2 వ ప్రతివాదులైన (JDr.1&2)మీ పైనా ఆర్బిటేషన్ అవార్డును పొంది అవార్డు అమలు చేయమని కోరుతూ అమలు అర్జీ (E.P.) దాఖలు చేసి ఉన్నారు. పై అమలు అర్జీ నందు కోర్టువారు మీకు మీరున్న అడ్రసుకు order 21, Rule. 37, నోటీసులు ఎన్నిసార్లు పంపించిన ఉద్దేశపూర్వకంగా తీసుకోకుండా తిప్పి వెనుకకు పంపుతూ ఉన్నారు. కావునా పై అమలు అర్జీ నందు మీకు ఏమైనా ఆక్షేపనలు వున్న ఎడల పై కోర్ట్ వారి యెదుట 13-11-2025వ తేదీన ఉదయం 10:30 గంటలకు కర్నూలు కోర్టు నందు హాజరై మీ ఆక్షేపనలు తెలుపుకోవలెను. లేని యెడల పై అమలు అర్జీ మీ పరోక్షమందు తీర్మానించబడునని తెలియజేయడమైనది.
(కోర్టు ఉత్తర్వుల మేరకు)
PD: 13.11.2025
Sri. N.SANJEEVA RAYUDU,
Sri. V.THIRUPALU,
Dhr తరపు న్యాయవాదులు, Kurnool,

మహారాజశ్రీ గౌరవనీయులైన IVవ అదనపు జిల్లా జడ్జి కోర్టు,
KURNOOL
E.P. No. 47 of 2025 in A.A. No. 916/2023
Between:-
M/S Shriram Transport Finance Co. limited..
Rep. by its GPA Holder Sri. Harikrishna Achary.
...Decree Holder
Versus
JDR1.
Kalandar.V S/o. Dilvar Hussain
H.No.81-156-A, Parvathi Nagar,
Nannurur village, Orvakal Mandal, Kurnool dist
JDR2
Mahaboob Basha .S.K S/o. Akber Vali,
H.No. 76-97-269-6, weekar section colony
Kurnool town & dist 518001.
...Judgment Debtors
1,2 వ ప్రతివాదులకు ఆర్డర్ 21 రూల్ 37 సి.పి.సి. నోటీసు :
పై నంబర్ అమలు అర్జీ (E.P.) లో వాది Dhr. అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారు 1,2 వ ప్రతివాదులైన (JDr.1&2)మీ పైనా ఆర్బిటేషన్ అవార్డును పొంది అవార్డు అమలు చేయమని కోరుతూ అమలు అర్జీ (E.P.) దాఖలు చేసి ఉన్నారు. పై అమలు అర్జీ నందు కోర్టువారు మీకు మీరున్న అడ్రసుకు order 21, Rule. 37, నోటీసులు ఎన్నిసార్లు పంపించిన ఉద్దేశపూర్వకంగా తీసుకోకుండా తిప్పి వెనుకకు పంపుతూ ఉన్నారు. కావునా పై అమలు అర్జీ నందు మీకు ఏమైనా ఆక్షేపనలు వున్న ఎడల పై కోర్ట్ వారి యెదుట 13-11-2025వ తేదీన ఉదయం 10:30 గంటలకు కర్నూలు కోర్టు నందు హాజరై మీ ఆక్షేపనలు తెలుపుకోవలెను. లేని యెడల పై అమలు అర్జీ మీ పరోక్షమందు తీర్మానించబడునని తెలియజేయడమైనది.
(కోర్టు ఉత్తర్వుల మేరకు)
PD: 13.11.2025
Sri. N.SANJEEVA RAYUDU,
Sri. V.THIRUPALU,
Dhr తరపు న్యాయవాదులు, Kurnool,

ప్రజాశక్తిపై స్పందన ఫోన్ : 9490099006

ప్రజల పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. ప్రజాశక్తిలో మీకు నచ్చిన నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మరింత పదును పెట్టుకోవడానికి వీలవుతుంది.

94900 99006 ఫోన్ నెంబర్‌కు ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయింత్రం 6 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే..

స్పందన, ప్రజాశక్తి తెలుగు దైలీ,
ప్రజాశక్తి భవనం-అమరరెడ్డి కాలనీ,
అరవింద హైస్కూల్ దగ్గర, తాడేపల్లి,
గుంటూరు జిల్లా - 522 501కు కానీ
editorprajasakthi@gmail.comకు
పంపవచ్చు.

IN THE COURT OF THE HON'BLE
VII th ADDL DIST. JUDGE :: KURNOOL:
E.P.No.:321/2024 in A.A No.14/2015
Between:
M/s Shriram Finance Ltd,.
Represented by its GPA Holder G.Muralli.
...Claimant/Decree Holder
-Versus-
Mr.Syed Rabiyabi and another.
...Respondents/Judgment Debtors
Mr.2. Syed Shaik Shavali
S/o Syed Ahammad
H no: 4-5-4-3, Balaji Nagar
Shantosha Nagar, Kurnool District. ...JDR'S
2 వ ప్రతివాదులకు ఆర్డర్ 21 రూల్ 37 నోటీసు :
పై నంబర్ అమలు అర్జీ (E.P.) లో వాది Dhr. అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారు 2వ ప్రతివాదులైన (JDr.2) మీ పైనా ఆర్బిటేషన్ అవార్డును పొంది అవార్డు అమలు చేయమని కోరుతూ అమలు అర్జీ (E.P.) దాఖలు చేసి ఉన్నారు. పై అమలు అర్జీ నందు కోర్టువారు మీకు మీరున్న అడ్రసుకు order 21, Rule. 37, నోటీసులు ఎన్నిసార్లు పంపించిన ఉద్దేశపూర్వకంగా తీసుకోకుండా తిప్పి వెనుకకు పంపుతూ ఉన్నారు. కావునా పై అమలు అర్జీ నందు మీకు ఏమైనా ఆక్షేపనలు వున్న ఎడల పై కోర్ట్ వారి యెదుట 13-11-2025వ తేదీన ఉదయం 10:30 గంటలకు కర్నూలు కోర్టు నందు హాజరై మీ ఆక్షేపనలు తెలుపుకోవలెను. లేని యెడల పై అమలు అర్జీ మీ పరోక్షమందు తీర్మానించబడునని తెలియజేయడమైనది.
(కోర్టు ఉత్తర్వుల మేరకు)
తేది: 13.11.2025
S.MADHAVI,
M.NARAYANA NAIK,
ADVOCAT FOR DHR KURNOOL

IN THE COURT OF THE HON'BLE
VII th ADDL DIST. JUDGE :: KURNOOL:
E.P.No.:426/2024 in A.A No.714/2019
Between:
M/s Shriram Finance Ltd,.
Represented by its GPA Holder.
...Claimant/Decree Holder
-Versus-
Mr.Lavan Goud Ediga and another.
...Respondents/Judgment Debtors
Mr. 2. T.Raghavendra
H no: 45/378-A-1, Labour Colony
Kallur Mandal, Kurnool District. ...JDR'S
2 వ ప్రతివాదులకు ఆర్డర్ 21 రూల్ 37 నోటీసు :
పై నంబర్ అమలు అర్జీ (E.P.) లో వాది Dhr. అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారు 2వ ప్రతివాదులైన (JDr.2) మీ పైనా ఆర్బిటేషన్ అవార్డును పొంది అవార్డు అమలు చేయమని కోరుతూ అమలు అర్జీ (E.P.) దాఖలు చేసి ఉన్నారు. పై అమలు అర్జీ నందు కోర్టువారు మీకు మీరున్న అడ్రసుకు order 21, Rule. 37, నోటీసులు ఎన్నిసార్లు పంపించిన ఉద్దేశపూర్వకంగా తీసుకోకుండా తిప్పి వెనుకకు పంపుతూ ఉన్నారు. కావునా పై అమలు అర్జీ నందు మీకు ఏమైనా ఆక్షేపనలు వున్న ఎడల పై కోర్ట్ వారి యెదుట 13-11-2025వ తేదీన ఉదయం 10:30 గంటలకు kurnool కోర్టు నందు హాజరై మీ ఆక్షేపనలు తెలుపుకోవలెను. లేని యెడల పై అమలు అర్జీ మీ పరోక్షమందు తీర్మానించబడునని తెలియజేయడమైనది.
(కోర్టు ఉత్తర్వుల మేరకు)
తేది: 13.11.2025
N.SANJEVA RAYUDU
M.NARAYANA NAIK,
ADVOCAT FOR DHR KURNOOL

Niwas Housing Finance Private Limited
(Formerly known as Indostar Home Finance Private Limited)
Regd. Office: - Unit No. 305, 3rd Floor, Wing 2/E, Corporate Avenue, Andheri- Ghatkopar Link Road, Chakala, Andheri (East), Mumbai – 400093
CIN : U65990MH2016PTC271587 Tel : +91 22 65202222
Email: connect@niwashfc.com; Website: www.niwashfc.com
NIWAS HOUSING FINANCE

నోటీసు

మాస్టర్ డైరెక్షన్ నాన్-బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీ - హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీ (రిజర్వ్ బ్యాంక్) డైరెక్షన్స్, 2021 లోని పేరాగ్రాఫ్ 93 ప్రకారం, **ప్లాట్ నెం: 27 మరియు 28, ఎన్‌వైనం: 238, గంజెల్లి రోడ్, చిన్నారి హాస్పిటల్ దగ్గర, యెమ్మిగనూర్ టౌన్ మరియు మండలం, కర్నూలు జిల్లా., ఆంధ్రప్రదేశ్-523105** వద్ద ఉన్న కంపెనీ శాఖా కార్యాలయం **ఫిబ్రవరి 14, 2025** వ్యాపార సమయాలు మూసివేయబడుతుందని నోటీసు ఇవ్వబడింది, ఎందుకంటే కార్యకలాపాలు **డోర్ నెం. 1/3510-2-3, 2వ అంతస్తు, రెవెన్యూ వార్డ్ నెం. 1, పైన ఆర్వి హాస్పిటల్, ఆదోని బైపాస్ రోడ్, యెమ్మిగనూర్, జిల్లా. కుమూల్, ఆంధ్రప్రదేశ్-518360** వద్ద ఉన్న సమీపంలోని శాఖా కార్యాలయముకు మార్చబడుతున్నాయి. ఏదైనా సహాయం అవసరమైతే, మీరు పైన పేర్కొన్న విధంగా సమీప శాఖా కార్యాలయమును సంప్రదించవచ్చు లే